# సుపరిపాలనలో.. తొలి అడుగు : ఎమ్మెల్యే అఖీల ప్రియ

– ఆళ్లగడ్డ, జూలై 2, ప్రభాతవార్త:



ఆళ్లగడ్డ పట్టణంలోని 5వ వార్డు శామ్యూల్ వీధిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పాల్గొని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం నేరవేర్చిన ఎన్నికల హామిలను వివరిస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిల మేరకు ప్రతిఒక్కటి నేరవేరుస్తున్నారని అన్నారు. తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంతమందికి, మూడు గ్యాస్ సిలిండర్లు, ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులనుచూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. అలాగే ఆళ్లగడ్డ ప్రజల కోసం సోలార్ పరిశ్రమలను తీసుకొని రావడం జరిగిందని అలాగే ఇప్పటికే ఆళ్లగడ్డ తాలూకలో 600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో ఆళ్లగడ్డకు ఏమైనా పరి శ్రమలు తీసుకువచ్చారని అని ప్రశ్నించారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడ వైసీపీ ఇవ్వలేదని మీరు ఇంకా అసత్య ప్రచారాలుచేస్తే రాబోయే రోజుల్లో మీ పార్టీ వైపు కూడ చూడడానికి ప్రజలు ఇష్టంగా లేరని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఉశేన్ బాష, టిడిపి నాయకులు, అనంత కళాశాల కరస్పాండెంట్ అనంతరామసుబ్బారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోటెత్తిన వరదనీరు..!

: నిండు కుండలా తుంగభద్ర

: 12 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల



కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి : అంతరాష్ట్రంలోని తుంగభద్ర రిజర్వాయర్కు వరద నీరు పోటెత్తింది. దీంతో డ్యామ్ నిండకుండలా జల కళ సంతరించుకుంది. పై నుంచి వరద నీరు పోటెత్తడంతో సంబంధిత అధికారులు గురువారం సాయంత్రం 12 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. వివరాలకు వెళ్తే రిజర్వాయర్ కెపాసిటి 105 టీఎంసీలు. గత ఏడాది 19వ నెంబర్ గేటు ధ్వంసం అయ్యింది. అధికారులు తాత్కాలిక గేటు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 35వేల కూసెక్కుల నీరు ఇన్ఫ్లో కొనసాగుతుండటంతో 78 టీఎంసీలు మాత్రమే స్టోరేజ్ చేయాల్సి వచ్చింది. ఈమేరకు నదికి 40 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. దీంతో డ్యామ్ నీటితో కళకళలాడుతోంది. మరో వారం పదిరోజుల్లో హెచ్ఎల్సీ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. ఆయకట్టు రైతు సాగుకు సన్నద్ధం అవుతున్నారు.




# సమయానికి రారు.. సమస్యలు తీర్చరు..!

- సమయం పదకొండు దాటినా పత్తాలేని రెవిన్యూ అధికారి
- రెవిన్యూ అధికారి లేక వెనుతిరిగిపోతున్న ప్రజలు
- పట్టించుకొని జిల్లా రెవిన్యూ యంత్రాంగం



**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కోట్లు వెచ్చించి ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రతి మండలానికి రెవిన్యూ కార్యాలయం ఏర్పాటు చేసింది. అందులో ప్రజా సమస్యల పరిష్కారానికి మండల రెవిన్యూఅధికారి నియమించింది. ప్రజా సమస్యలు పరిష్కారానికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవిన్యూ అధికారి కార్యాలయంలో విధుల్లో ఉండి ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదు వివిధ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. అందుకు విరుద్ధంగా నందవరం మండల కార్యాలయంలో రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి కార్యాలయానికి ఎప్పుడు వస్తారో వారు ఏ ఒక్కరికి అర్థం కానీ పరిస్థితి సమస్యల నిమిత్తమై ప్రజలు కార్యాలయానికి వస్తే అధికారి లేక నానా అవస్థలు పడుతున్నారు. రెవిన్యూ అధికారి మాత్రం సమయానికి రారు. ప్రజా సమస్యలు తీర్చరు అన్నచందంగా కార్యాలయంలో అధికారులున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.**



నందవరం, జూలై 3, ప్రభాతవార్త:

రెవిన్యూ అధికారి ప్రజా సమస్యలు తమకేమి పట్టవన్నట్లుగా విధులకు తమకు నచ్చిన సమయంలో చుట్టపు చూపుగా కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పదిగంటలకు రావాల్ి్సన అధికారి 11.30 గంటలు అయినా రెవిన్యూ అధికారి పత్తా లేదని కనీసం తలుపులు కూడ తీయని వైనం కనిపిస్తోంది దని ప్రజలు తెలుపుతున్నారు. అరకొర వర్షాలతో తమ యొక్క పంట రుణాలను బ్యాంకుల్లో తీసుకోవడానికి బ్యాంకు వెళ్లితే అడంగల్, ఆర్ఓఆర్ తీసుకురమ్మని బ్యాంకు అధికారులు పంపిస్తున్నారు. స్థానిక మీసేవా సెంటర్, సచివాలయాలోల ఆర్ఓఆర్ అడంగల్ తీయడానికి వెళ్లితే వెబ్ ల్యాండ్లో మీ యొక్క సర్వేనం. యొక్క వివరాలు రావడం లేదని తెలుపుతున్నారు. అక్కడి నుండి రెవిన్యూ కార్యాలయానికి వెళ్లితే అధికారులు లేక ఆర్ఓఆర్, అడంగల్ రాక తమ సమస్యను ఏవరికి చెప్పాలో తెలియక వచ్చిన దారిలో వెను తిరిగిపోతున్నారు. రెవిన్యూ అవసరాలు తీర్చే అధికారి కార్యాలయానికి రాకపోతే జిల్లా అధికార యంత్రాంగం మాత్రం నందవరం వైపు కన్నెత్తిచూడడం లేదని ప్రజలు జిల్లా అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నందవరం రెవిన్యూ అధికారిపై కఠినచర్యలు తీసుకొని ప్రజలకు రెవిన్యూ సమస్యలను తీర్చాలని ప్రజలు అధికారులను ముక్తకంఠంతో కోరుతున్నారు.

**మండల రెవిన్యూ అధికారి శ్రీనివాసులు వివరణ :** విధుల నిర్లక్ష్యంపై పలుమార్లు వార్తపత్రిక ప్రతినిధి మండల రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులును చరవాణి ద్వారా వివరణ కోరగా రెవిన్యూ అధికారికి 10 సార్లు చరవాణి ద్వారా సమాచారం చేరవేస్తే ఆయన ఏమాత్రం స్పందించలేదన్నారు.

**అదోని సబ్ డివిజన్ కలెక్టర్ వివరణ:** మండల రెవిన్యూ అధికారి కే శ్రీనివాసులు విధుల నిర్లక్ష్యంపై అదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ను నందవరం వార్త ప్రతినిధి వివరణ కోరగా మండల రెవిన్యూ అధికారి క్షే త్రస్థాయి పర్యటనలో విధుల నిమిత్తమై గ్రామాల వైపు తిరుగుతున్నారా, లేక అనాధికారికంగా విధులను ఉల్లంఘిస్తున్నారా అని మండల రెవిన్యూ అధికారులను పరిశీలించి విధుల ఉల్లంఘనపై జిల్లా రెవిన్యూ అధికారులకు తెలిపివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వ లోనే.. అభివృద్ధి సాధ్యం

– ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

– సందడిగా సుపరిపాలనలో తొలి అడుగు



గడివేముల, జూలై03, ప్రభాతవార్త;

టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారంనాడు మండలంలోని బూజునూరు గ్రామంలో సందడిగా జరిఇంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి బూజునూరు గ్రామ టీడీపీ నాయుకకలు పంట రామచంద్రారెడ్డి, పంట దిలీప్కుమార్రెడ్డి, వంశీధర్రెడ్డి, మద్దిలేటిరెడ్డిల ఆధ్వర్యంలో గడివేముల మండల టీడీపీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి గ్రామ నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం యేడాది ప్రగతిపై కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, సింగిల్ విండో ఛైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు పంట రామచంద్రారెడ్డి, యువ నాయకుడు పంట దిలీప్కుమార్రెడ్డి, పంట వంశీధర్రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు బిడుదూరి సీతారామిరెడ్డి, పాణ్యం మార్కెట్యార్డు చైర్మన్ అంగజాల గీత, బూజునూరు కొత్త బోయిన మల్లికార్జున, ఐటీడీపీ జంగిటి మల్లికార్జున, పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బీవీఎన్ రాజు, గడివేముల టీడీపీ కార్యకర్త షఫీ, మంలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి.. చైతన్య దీప్తి..!

- భారత కీర్తిని ప్రపంచానికి రెపరెపలాడించిన మహనీయుడు వివేకనందుడు..
- నేడు వివేకనందుడి వర్థంతి..



కోసిగి, జూలై 3, ప్రభాతవార్త

భారత దేశానికే కాదు యావత్ ప్రపంచానికే ఒక దివ్య తేజం..మతానికి కొత్త అర్థం ఇచ్చి, సేవకు పరమార్థాన్ని నిర్వచించి, నరుడే నారాయణుడని, మానవ సేవే మాధవ సేవ యని చాటి చెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకనందుడు.. ఆయన గొప్ప దేశ భక్తుడు, యువతరాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి, భారతదేశ ఘనతను వర్ణిస్తూ ఆయనే యువతకు స్ఫూర్తిగా చైతన్యదీప్తిగా భాసిల్లిన మహను భావుడు స్వామి వివేకనందుడు.. విలక్షణ జీవన శైలి, విశిష్టమైన ఆయన సేవలు నేటి యువతకు మార్గదర్శకం.. ఆదర్శనీయం.. ఆవశ్యం.. యుగయుగాల హిందూ విజ్ఞాన సంకలనం, మహోన్నత, అతి ప్రాచీన భారతీయ సంస్కృతిని, దేశభక్తిని, జాతీయ భావాన్ని ప్రతి ఎదలో ప్రతిధ్వనించేటట్లుగా, ప్రతినిత్యం స్మరించేటట్లుగా ప్రచారంచేసి యావత్ జాతినంతా మేల్కొలిపి, అనాదిగా ఎన్నో అవాంతరాలను తట్టుకుని ప్రపంచ నలుమూలలా కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన మహనీయుడు వివేకనందుడు.. ఇక్కడనే ఈ ఒక్క దేశంలోనే మానవ హృదయం అతి విశాలమై అనంత విస్తృతిని పొంది తోటి మానవ జాతినే కాక పశు పక్ష్యాదులతోసహా సమస్త ప్రాణికోటి చేత సర్వజగత్తు ఉచ్చం, నీచం లేకుండా, తనతోనే ఉన్నట్లు భావన చేయగలిగింది.. అన్నారు స్వామి వివేకనందుడు..1863జనవరి 12న కలకత్తలో విశ్వనాథ దత్త, భువనేశ్వరి దంపతులకు జన్మించిన వివేకనందుని తొలి నామం నరేంద్రుడు..ఇక వివేకనందుడిని గురించితెలియని భారతీయుడు ఉండరంటే అతిశయోక్తి కాదు.. వివేకానందుని ప్రసంగాలు యువత లోని శక్తిని మేల్కొలి చిన్నప్పటి నుంచి నరేంద్రుడి కల్లోఒక దివ్య శక్తి వెలుగు రూపంలో కనిపించేది.. ఆ సమయంలో దక్షిణేశ్వరంలో ఉన్న రామకృష్ణ పరమహంసతో పరిచయ మేర్పడింది.. అనతి కాలంలోనే నరేంద్రుడు రామకృష్ణుని ముఖ్య శిష్యుడైనాడు.. 1886లో పరమహంస నిర్యాణం అనంతరం నరేంద్రుడు పరివ్రాజకుడిగా యావత్ భారతదేశం పర్యటించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాడు.. ముఖ్యంగా పరమహంస అభీష్టం మేరకు వివేకానందుడుగా తన పేరును మార్చుకున్నాడు.. ఆయన గొప్ప ఉపాన్యాసకుడు 1893 సెప్టెంబరులో అమెరికా లోని చికాగో పట్టణంలో జరిగిన మహాసభలో ఆయన చేసిన ప్రసంగం ఈ రోజుకూ ప్రపంచ దేశాలంతట ప్రతి ధ్వనిస్తోంది.దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని బోధిస్తూ మూడు వందల ముప్పై కోట్ల దేవతలలోనూ నమ్మకమున్నా నీలో నీకే విశ్వాసం లేకపోతే నీకుముక్తి లేదని, దేశ ప్రజలందరికి ఆత్మవిశ్వాసం క్రియాశూరత్వం కావాలన్నారు.. దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని చెప్పారు.. ప్రపంచానికితేజస్సు పంచిన ఇంతటి మహామూర్తి వివేకానందుడు అతి చిన్న వయసులో అంటే 40 ఏళ్లకే 1902 జూలై 4వ తేదిన తనువు చాలించారు.. ఒక అనర్ఘ ఆధ్యాత్మిక మేధావిని మన దేశం కోల్పోయింది.. ఈ సందర్భంగా

# కర్నూలు రైల్వే స్టేషన్ , రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు..



కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :

ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ గారు ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ కర్నూలు పోలీసులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా కర్నూలు రైల్వేస్టేషన్ లో మీడియాతో మాట్లాడారు. కర్నూలు పోలీసులు , ఈగల్ టీ్ం , స్పెషల్ పార్టీ పోలీసులు , డాగ్స్ స్క్వాడ్ బృందాలు, రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు సంయుక్తంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు రైల్వేస్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీలలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారితో పాటు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, అబ్దుల్ గౌస్, గుణశేఖర్ బాబు, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు.. ప్రజల్లో ఆనందం..!

– రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్

నంద్యాల,జూలై 3,ప్రభాతవార్త ప్రతినిధి:



నంద్యాల టౌన్ 40 వార్డు చిన్న ఆస్పత్రి వీధులలో టిడిపి ఇన్చార్జ్ పట్టణ టిడిపి అధ్యక్షులు మునీర్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలోనిర్వమించిన సుపరిపాలనలో తొలి అడుగు రెండో రోజు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు మరియు వార్డు నాయకులు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీశ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకొని మై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమయింది. ప్రజల అభివృద్దే కూటమి లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవ ప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. టిడిపి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యంగా రైతులు మహిళలు యువత మరియు వెనుబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అంధించడంతో పాటు పాలనలో జవాబుదారితనం పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం అని ఆయన అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్ళి గడప గడపకు చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు. గత అయిదేళ్ళలో వైసిపి హాయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోను ప్రజలు మెచ్చిన పాలన అంధించామని,గణాంకాలతో అంధించాలని వివరించారు. అత్యధికకుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే ఇప్పుడు ఇంటిలో అర్హత కలిగిన పిల్లలు ఎంత మంది అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున తల్లి ఖాతాలో జమచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పట్టణ ప్రాంతాలలో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్న క్యాంటిన్లు ప్రారంభించడం, నెలవారి పించన్ రూ.4 వేలకు పెంచడ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డియస్సీ ఒంటరి మహిళలకు పించన్లు డ్వాక్రా సంఘాలలో ఋణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు, ఉచిత గ్యాస్ పథకం అంధించామన్నారు. అలాగే త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలబడం ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు 120 దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :



జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ ఆర్ రామచంద్రరావు కర్నూలు నగర ట్రాఫిక్ సిఐ మన్సూర్దిన్ కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొ న్నారు. గత 120 సంవత్సరాలుగా దేశ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ లలో కెనరా బ్యాంకు ముందు స్థానంలో ఉందని సీఐ మన్సూరుద్దీన్ గారు ప్రశంసించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ కర్నూలు నగర ప్రజలకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలలో ముందుండి కెనరా బ్యాంకు సేవలు అందిస్తుందని తెలియజేశారు ఈసందర్భంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో కర్నూలు నగరంలో వివిధ చోట్ల ఈ వారం రోజులపాటు మొక్కలు నాటే కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు కర్నూలు జిల్లాలో 34 బ్రాంచ్ లతో అన్ని రకాల బ్యాంకింగ్ సేవలతో కెనరా బ్యాంకు ఎల్లప్పుడూ ముందు స్థానంలో ఉంటుందని, జూన్ ఒకటవ తారీఖు నుంచి సేవింగ్స్ ఖాతాలో నగదు నిల్వల నిర్వహణకు ఎలాంటి చార్జీలు లేవని ఇలాంటి మరెన్నో సేవలు కెనరా బ్యాంకులో ప్రత్యేకంగా ఉన్నాయని జిల్లా ప్రజలు కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.

# చెరువులను తలపిస్తున్న రోడ్లు ..!

: దారుణంగా తయారైన ఆదోని పెద్దకడబూరు రోడ్డు

: అష్ట కష్టాలు పడుతున్న ప్రజలు ..

: 13 ఏళ్ల క్రితం వేసిన రోడ్డే దిక్కు కనీసం గుంతలైన పూడ్చాలని ప్రజలు వేడుకోలు ..

పెద్దకడబూరు జూలై 3 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పెద్దకడబూరు నుండి వెళ్లే ప్రధాన రహదారులైన ఆదోని , కమ్మలదిన్నె నుండి ఎమ్మిగనూరు వెళ్లే రహదారులు దారుణంగా తయారయ్యాయి రెండు రోజులుగా వర్షాలు కురవడంతో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి పెద్దకడూరు నుండి ఆదోని వెళ్లే రహదారి చిన్న కాలువ దగ్గర రోడ్డుపై మోకాళ్ళ లోతు నీరు ఆగడంతో ఆటలో ప్రయాణించే ప్రజలు బైకులపై వెళ్లే అధికారులు అష్ట కష్టాలు పడుతూ ప్రయాణిస్తున్నారు బుధవారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో చిన్న కాలువ బ్రిడ్జిపై భారీగా వరద నీరు చేరి రోడ్డుపై ప్రవహించడంతో వాహనాలు వెళ్లలేక చాలాసేపు నిలిచిపోయాయి రోడ్లకు ఎక్కడపడితే అక్కడ గుంతలు పడడంతో వర్షపు నీరు ముందుకు పోలేక గుంతలు నిండిపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక తెలియక వాహనదారులు ప్రాణాలు అర అరిచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నామని వాపోతున్నారు గత వైసిపి ప్రభుత్వం లో కూడా ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉండేదిని అప్పట్లో తెలుగుదేశం నాయకులు రోడ్లపై చేపల పట్టి నిరసన తెలిపారు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్లు బాగు చేస్తామని చెప్పి నేటికీ సంవత్సరకాలం దాటిపోయిన గుంతల కూడా గరుసు వేయలేదని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే రోడ్డు వేయకున్న పర్వాలేదు కనీసం గుంతలు లైయిన పూడ్చాలని పాలకులకు మొరపెట్టుకుంటున్నారు ఇలాగే రోడ్డును వదిలేస్తే వచ్చే రెండు మూడు నెలల్లో కురిసే భారీ వర్షాలకు ప్రజల ప్రాణాలకే ముప్పు ఉందని పలువురు వాపోయారు ఇప్పటికైనా ప్రజలు వాహనదారుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ఆదోని ఎమ్మిగనూరు రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు 13 ఏళ్ల క్రితం వేసిన ఆదోని రోడ్డు నేటికీ ఆ రోడ్డును టిడిపి వైసిపి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శిస్తున్నారు ఇప్పటికైనా పాలకులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే ప్రజల ప్రణాళిక గాలిల్లో కలిసిపోయినట్లేనని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు

# తెదేపాలో ఉన్న కోవర్టులను సాక్ష్యాధారాలతో త్వరలోనే బయటపెడతాం..!

**- మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ - మనలో ఐఖ్యత లేనందున ప్రతిపక్షాలకు బలం దొరుకుతుంది.**



**వెల్దుర్తి, జులై3, ప్రభాతవార్త :**
తెదేపాలో ఉన్న కోవర్దులను త్వరలోనే సాక్ష్యాధారాలతో బయట పెడతామని మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.ఆయన తన స్వగృహంలో గురువారం మండల తెదేపా నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున స్థానిక తెదేపా కార్యాలయంలో నా మిత్రుడు సుబ్బరాయుడు చెప్పినట్లుగా పార్టీలో కోవర్టులు ఉన్నారన్నారు.కోవర్టులు ఎవరో తాము బయటపెట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్,పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లి పార్టీ నుంచి సస్పెండ్ చేయిస్తామన్నారు.ఇక గ్రామాభివృద్దిలో భాగంగా త్రాగునీటి సమస్యలు ఉన్నాయని తాను ఎమ్మెల్యేతో మాట్లాడి అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా ముందుకు వెళ్తున్నానన్నారు.బిసి బాలికల వసతిగృహం-1,2లను ఏర్పాటుచేసి బాలికల చదువుకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహాకారంతో శ్రీకారం చుడుతున్నామన్నారు.ఇక అద్దె భవనంలో కొనసాగుతున్న మహాత్మజ్యోతిరావు పూలే బిసి బాలికల పాఠశాల వసతిగృహం ఏర్పాటుకు ఎమ్మెల్యే సహాకారంతో అధికారులతో మాట్లాడి 11 ఎకరాల భూమిని గుర్తించామన్నారు.త్వరలోనే దాదాపు రూ.50 కోట్లతో పనులు చేయిస్తామన్నారు.మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్, తెదేపా మాజీ మండల అధ్యక్షులు సూదేపల్లి జయరాముడు, వీరభద్రుడు, సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, రత్నాపల్లి ఆనంద్, వడ్డె మలికార్జున, నర్సాపురం రాముడు, వడ్డెరసంఘం మండల అధ్యక్షులు వడ్డెమహేష్, కొత్తూరు క్రిష్ణ, బింగిదొడ్డి మల్లికార్జున, పూలరాముడు, హరి, రాజేష్, గోపాల్, మద్దిలేటి, శ్రీను, హారి, రామళ్లకోట రమణ, రాజునాయక్, యం.బాలరాజు, బోయపాటిశీను, విద్యాకమిటీ ఛైర్మెన్ సూరి, రంగస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది గురుపూజోత్సవాలు

**- నూతన కమిటీ ఎన్నిక**



**దేవనకొండ, జూలై03, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన దేవనకొండలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ధి గురుపూజోత్స వాలు గురువారం నిర్వహించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ నూనత మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆదోని జిల్లా సంఘటన కార్యదర్శిగా ఆకుల భీమేష్, విశేష సంపర్క ప్రముఖుగా మల్లికార్జునరెడ్డి, రిటైర్డ్ మాస్టర్ ఎ.ఉచ్చీరప్ప, ఆర్‌ఎసెస్ రామలింగయ్య, విజయ్ ఆధ్వర్యంలో కమిటీని వేశారు. ఈ కమిటీలో మండలాధ్యక్షులుగా ఎఫ్‌ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ పి.రఘునాథ, ఉపాధ్యక్షులు ఆర్.రామన్నగౌడ్, కోశాధికారి బి.కౌలుట్లయ్య, కార్యదర్శి మల్లికార్జునగౌడ్, సత్సంగ ప్రముఖ దేవనకొండ ఎర్రోగటి మధు, మాతృశక్తి ప్రముఖఖ కె.సరస్వతిలను ఎన్నుకున్నారు.

## పురపాలక సంఘంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి సంక్షేమ పథకాలు

**;ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పట్టణంలో సుపరిపాలన : పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, షాకీర్ హుసేన్, ముత్తు, మోటర్ షఫివుల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ఆత్మకూరు, జూలై03, ప్రభాతవార్త:**



పురపాలక సంఘంలో అర్హులైన లబ్దిదారులకు ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందించే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవ తీసుకుంటున్నారని పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు ముత్తు, బూత్ కన్వీనర్లు షాకీర్‌హుసేన్, పీరోజ్, అమ్రుల్లా, మోటర్ షఫివుల్లా, నబిరసూల్, కాట రఫిక్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని 11వ వార్డు పరిధిలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకరాలతో ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేస్తూ రాష్ట్రంలో ఏడాది కాలంలోనే సుపరిపాలన విజయవంతంగా కొనసాగించడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా పట్టణంలో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విదంగా కూటమి ప్రభుత్వం నిలచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిద వార్డుల బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, వార్డు ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తా..!

**: ఆలూరు నూతన పరిశీలకులు పూల నాగరాజు**

**ఆలూరు, జూలై, 03, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అన్ని మండలాల్లో అభివృద్ధి కోసం పనిచేస్తానని, (కృషి చేస్తానని) ఆలూరు నూతన టిడిపి పరిశీలకులు, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. గురువారం ప్రభాతవార్తతో ఫోన్లో ఆలూరు పరిశీలకులు పూల నాగరాజు మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కు తనను పరిశీలకునిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఆలూరు తాలూకాలో టిడిపి పార్టీలో అందర్నీ కలుపుకొని ఆలూరులో అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అలాగే నియోజకవర్గ కమిటీ, మండల, గ్రామ, అందరితో కలిసి కమిటీలను తొందరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైకాపా ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ గ్రామం చూసిన అభివృద్ధి జరుగుతుందన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలి

**ఆత్మకూరు, జూలై03, ప్రభాతవార్త :**



మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్, ఏఐటియుసి నాయకులు బీసన్నలు అన్నారు. గురువారం పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్‌కు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబరు 36 ప్రకారం రూ.21వేలు, రూ.24,500లు అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఫిఎఫ్ చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగరాజు, దొరస్వామి, రూతమ్మ, రాజీవ్, శంకరావు, దానమయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి.. తెలుగుదేశం...!

**: సుపరిపాలనలో తొలి అడుగు**

**పెద్దకడబూరు, జూలై 3, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడరు బసలదొడ్డి గ్రామల్లో మొదటి సంవత్సరం సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరై గత సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ను ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలం లోనే పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, పథకాలును అమలు చేశామన్నారు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రైతులకు రైతు భరోసా పథకాలను కూడా అమలు



చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు ప్రభుత్వం చేసిన మంచి పనులను, ప్రజలు గుర్తించుకోవాలని వారు కోరారు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే మరోసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున మీసేవ ఆంజనేయులు వీరేష్ గౌడ్ ఇమ్మానియేల్ రంగస్వామి బసలదొడ్డి మల్లికార్జున హనుమయ్య యోహాన్ అయ్యప్ప పాల్గొన్నారు.

## పార్టీకి నష్టం తెచ్చే వారిని ఉపేక్షించేది లేదు-జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు

**- అధికారుల్లో మార్పు రావాలి..- పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది..**



**వెల్దుర్తి,జులై3,ప్రభాతవార్త:**
పార్టీకి నష్టం తెచ్చే వారిని ఉపేక్షించేది లేదని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు హెచ్చరించారు.స్థానిక తెదేపా కార్యాలయం ఆవరణలో ఆయన మండలంలోని తెదేపా నాయకులు, కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్బంగా సుబ్బ రాయుడు మాట్లాడుతూ తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,దీపం పథకం అమలు చేస్తున్నామన్నారు.రాబోవు రోజుల్లో యువతకు ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్‌ల ఆధ్వర్యంలో ఒప్పందాలు జరిగాయన్నారు.16347 పోస్టులతో డిఎస్సీ, పోలీస్‌శాఖలో నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు అన్నదాత సుఖీభవ అందించబోతున్నామన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ఈ ప్రభుత్వంలో ఏయే పనులు చేశాము,ఏయే సంక్షేమపథకాలు వచ్చాయో వివరించాలన్నారు.జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,చెరుకులపాడు కొత్తూరు పుల్లయ్య,నాయకులు టిఇ.బలరాంగౌడ్, ఈదుల వెంకటరాముడు,నర్సాపురం రాజేశ్వరరెడ్డి, రామక్రిష్ణఆచారి, అమర్‌నాథ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, రామాంజనేయులు, మహీధర్‌రెడ్డి, కోదండపాణి, మంగంపల్లి శ్రీనివాసులు, రమణారెడ్డి, మురళిరెడ్డి, యం.బజారు, సుధాకర్ పాల్గొన్నారు

## మొహారం వేడుకలను ప్రశాంతంగా చేసుకోవాలి

**- వెల్దుర్తి ఎస్సై జి.అశోక్**

**వెల్దుర్తి, జులై3, ప్రభాతవార్త:**



మొహారం వేడుకలను ప్రశాంతంగా చేసుకోవాలని వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ మండల ప్రజలను కోరారు. మండలంలోని అల్లుగుండు గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. గ్రామంలోని పీర్లస్వాముల నిర్వాహకులు, గ్రామప్రజలతో ఎస్సై మాట్లాడారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే ఈ పండుగను కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కల్లుదేవకుంటలో తొలి అడుగు కార్యక్రమం - మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, జూలై03, ప్రభాతవార్త;**



అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం మండలం లోని కల్లుదేవకుట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముకయ అతిథిగా పాల్గొని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ముందుగా గ్రామ టీడీపీ నాయకులు బావిగడ్డ రాఘన్న, మల్లయ్య, భీమన్న ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు కరపత్రాలు అందించి అభిప్రాయాలు తెలుసున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, వరదరాజులు, డీసీ తిమ్మప్ప, చెట్నెహళ్లి నాగేష్, వరదరాజులు, నరసింహాచారి, పవన్‌కుమార్, లింగప్ప, వీరారెడ్డి, నరసింహులు, గోపాల్, కల్లుదేవకుంట నాయకులు రాగన్న, భీమయ్య, మల్లయ్య, మహేష్‌నాయుడు, ఈడిగ రాగన్న, అబ్రహం, ప్రభుదాస్, రామయ్య, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**- సుపరిపాలనలో తొలి అడుగు - ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు రూరల్, జూలై 3, ప్రభాతవార్త:**



టిడిపి ప్రభుత్వం సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలు సంతోషంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై విశ్వాసంగా ఉన్నారని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పాములపాడు మండలంలోని భానుముక్కల, వానాల గ్రామాల్లో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యేకు సమాధానం ఇస్తు ఇంట్లో ముగ్గురు ఉన్నా ఎంతమంది ఉన్నా తల్లికి వందనం పడ్డాయని, ఉచిత గ్యాస్ సిలిండర్లు వస్తున్నాయని, రూ.4 వేల పెన్షన్ అందుతుందని ఎమ్మెల్యేకు సంతోషంగా ఉత్సాహంగా తెలిపారు. ఇచ్చిన మాట ముఖ్యమంత్రి నేరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ప్రజలు ముఖ్యమంత్రిని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జడ్పీహెచ్ హైస్కూల్‌లో మధ్యాహ్నభోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రుచిగా పెడుతున్నారా అని అరాతీశారు. బుక్కులు, యూనిఫాం బ్యాగులు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. క్లాస్‌రూంలను పరిశీలించారు. స్వయాన ఎమ్మెల్యేనే విద్యార్థులకు రాగిజావాను అందించారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలకు తాగునీటి సమస్య ఉందని హెచ్‌ఎం మనోహర్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీడిఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల నాయకులు తిమ్మారెడ్డి, రవీంద్రనాద్‌రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వర్‌రావు, రాము చౌదరి, గోవిందు, లక్ష్మీకాంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, స్వాములు, బాలమల్లేశ్వర్‌రెడ్డి, మదుసూదన్‌రావు, కృష్ణయ్య, శివశంకర్‌స్వామి, రామకృష్ణ, సురేష్, నాగలక్ష్మీరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నతస్థాయికి ఎదుగుతారు-డీఎస్పీ ఉపేంద్ర

**గోనెగండ్ల, జూలై, 3, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యపట్ల అంకిత భావంతో ఉండాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని హెచ్ కైరవాడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం పోలీసులు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అందుకు కష్టపడాల్సి వస్తుందన్నారు.మనం కన్నకలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాను ఇష్టాంగా మర్చుకొని పోరాడాలన్నారు.పెద్దలను గౌరవించాలని తన పనులుతామే చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అలాగే ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూడనమ్మకాలను నమ్ముకోరాదని తెలిపారు.చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ విజయభాస్కర్, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రాజేష్, గురునాథ్‌రెడ్డి, ఉలిసెప్ప, పెద్దయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5న బనగానపల్లెలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

**- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జన్మదినం సంధర్భంగా సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమం**

**నంద్యాల, జూలై 3, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా బనగానపల్లె నియోజకవర్గం అసాంతం పచ్చదనం-పరిశుభ్రతతో కూడిన వాతావరణ కోసం చేపట్టిన మొక్కలు నాటే(ప్లాంటేషన్) బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు,పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. బనగానపల్లె నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపాలనే సదుద్దేశ్యంతో ఈ నెల 5వ తేదీన మంత్రి జనార్ధన్‌రెడ్డి జన్మదినం పురస్కారించుకొని సొంత నిధులతో ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. గురువారం బనగానపల్లె మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతు ప్రకృతి పరిరక్షణలో బాగంగా నిర్వహించే ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు విద్యార్థులు, యువకులు సామూహికంగాపెద్ద ఎత్తున పాల్గొనేలా అవగాహన కలిపించాలని మంత్రి అధికారులకు సూచించారు. తన పుట్టిన రోజు సంధర్భంగా సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు సామాజికవేత్తలు అన్ని వర్గాల వారు పాల్గొని పెద్దఎత్తున పచ్చదనంపై అవగాహన కల్పించేందుకు కృషి చేద్దామన్నారు.భాగంగా బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల, కళాశాల ప్రాంగాణాలలో సైతం పెద్దఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ భాధ్యత తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సంధర్భంగా మొక్కలు నాటే గుంతలను మంత్రి పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో, డిఈఓ, ఎంఈవో పాల్గొన్నారు.

## స్ప్రిన్క్లర్ డ్రిప్పులపై అవగాహన సదస్సు

**పత్తికొండ, జూలై 3, ప్రభాతవార్త:**



పట్టణ సమీపంలోని శ్రీశక్తి భవనం సమావేశ భవనంలో స్ప్రిన్క్లర్ డ్రిప్పుపై పీడీ శ్రీనివాసులు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతు పత్తికొండ క్లస్టర్ సమీపంలోఉన్న ఉద్యానశాఖలో పని చేస్తున్న వారికి, రైతులు పండ్లు పూలు తోటలపైన మంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రతి రైతును చైతన్యవంతంచేయాలని పీడీ సూచించారు. తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ లాభం పొందేందుకు రైతులకు స్ప్రిన్క్లర్ డ్రిప్పుపై అవగాహన ఉండే విధంగా అధికారులు రైతులను చైతన్య వంతులను చేయాలని పీడీ తెలిపారు.

## సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం

**- మండల ప్రసిడెంట్ ఎంఏ కలాం**



**వెలుగోడు, జూలై 2, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ అదిష్టానం పిలుపుమేరకు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాలతో గురువారం వెలుగోడు పట్టణంలోని 114బూత్ నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎం అబ్దుల్ కలాం, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, సీనియర్‌నాయకులు ఎం శంకర్‌రెడ్డి, డాక్టర్ జాకీర్ ఉశేన్, అమీర్ హంజా, సంజీవరాయుడు, ప్రసాద్, ముర్తుజా, మెడికల్ స్టోర్ రాములు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్బంగా గ్రామాల్లో వున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వేదికగా ఈకార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అములయ్యేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తాం

**- ఎక్సైజ్ సీఐ సైదుల్ - 15 లీటర్ల నాటుసారా స్వాధీనం - 300 లీటర్ల బెల్లంఊట ధ్వంసం**

**ఆదోనిలీగల్, జూలై03, ప్రభాతవార్త;**



నాటుసారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. నవోదయం 2.0లో భాగంగా ఆదోని పట్టణంలోని రణమండల కొండల్లో 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడులు చేయగా 300 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేయడం జరిగిందనాన్నరు. ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ లాలు అలియాస్ లాలుస్వామి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

## సమయపాలన పాటిస్తు మెరుగైన సేవలు అందించండి

**- ఈసిహెచ్‌ఎస్ డా.లలిత**



**బేతంచెర్ల, జూలై 3, ప్రభాతవార్త:**
వైద్యశాలలో సమయపాలన పాటిస్తు రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఈసిహెచ్‌స్ జిల్లా అధికారిని డాక్టర్ లలిత సిహెచ్‌సి ప్రభుత్వ వైద్యశాల సిబ్బందిని అదేశించారు. గురువారం ఆమె వైద్యశాలను తనిఖీచేశారు. ఈసందర్బంగా వైద్యులకు సిబ్బందికి పలు సూచనలు చేయడంతో పాటు వైద్యశాల విధులకు సంబంధించిన రిజిష్టర్‌లను పరిశీలించారు. వైద్యశాలలోని వివిధ వార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ త్వరలోనే పోస్టుమార్టం సేవలను అందుబాటులోకి తెచ్చేవిధంగా చర్యలు చేపడతామన్నారు. అలాగే ఎక్స్‌రే సేవలను అందుబాటులోకి తెస్తామని హామి ఇచ్చారు. ఆమె వెంట డాక్టర్ సాగరిక, ఇతర వైద్యులు ఉన్నారు.

## చెత్తబండి ట్రాక్టర్‌ని వైసీపీ నాయకులు దుర్వినియోగం చేస్తున్నారు

**- మండిపడిన యువ నాయకులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి**

**గడివేముల, జూలై03, ప్రభాతవార్త;**



మండలంలోని బూజునూరు గ్రామంలో గురువారంనాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామం కోసం జేఎస్‌డబ్ల్యూ కంపెనీ వారు ప్రజెంటేషనన చేసిన చెత్తబండి ట్రాక్టర్‌ని వైసీపీ నాయకులు తమ అవసరాలకు వాడుకుంటున్నారని, ప్రజల అవసరాలను తీర్చకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాము బీసీ కాలనీలో మురుగునీరు నిలబడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే తమ సొంత ఖర్చులతో డోజర్ కొట్టించామని, తమ పంట పొలాల్లో కాలువలు తీపించి బీసీ కాలనీ రోడ్డుపై మురుగునీరు నిలబడకుండా చేశామని గుర్తు చేశారు. అలాగే అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా తాము కృషి చేశామని గుర్తు చేశారు. ఎలాంటి వివక్ష లేకుండా గ్రామ ప్రజలందరికీ అర్హులైన వారికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చేస్తున్నామన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి - మునుగాలల్లో ఇంటింటికీ తెలుగుదేశం**

**గూడూరు,జులై 3, ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం మండలంలోని మునగాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మునగాల గ్రామంలో ఆయన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రజలకందించే వివిధ రకాల పతకాలను వివరించారు. ఏడాది పాలనల్లో సాధించిన ప్రగతి,ప్రజలకందించిన సంక్షేమ పథకాల అమలు గురించి నేరుగా ప్రజల దగ్గరకే వెళ్లి పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో తమ నేత ప్రజలకిచ్చిన హామీలన్నీ పరిష్కరిస్తున్నారన్నారు. భారత దేశంలో ఎక్కడా కూడా ప్రతి నెల పేదలకు ఇచ్చే 4వేలు,వికలాంగులకు ఆరు వేల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే పెంచిన ఫించన్లతో పేదల జీవితాలల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపిందని గుర్తు చేశారు. ఇంకా త్వరలో రైతులకు సుఖీభవ,ఉచిత బస్సు ప్రయాణాలను కల్పించేందుకు సర్వం సిద్ధం చేస్తుందన్నారు. గత 8 ఏళ్ల నుంచి నిల్చి పోయిన డిఎస్సీ ఉద్యోగాల భర్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి చేస్తున్నారన్నారు. దీపం పథకం ఇంద ఏడాదికి మూడు సిలీండర్లను ఉచితంగా అందిస్తున్నామని, ఇలా కూటమి ప్రభుత్వం అన్ని రంగాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ వచ్చే నాల్గేళ్లల్లో రాష్ట్రాన్ని ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అడుగులేస్తుందన్నారు. గ్రామంలో తల్లీకి వందనం కింద 240 మందికి ఆర్థిక సహాయం అందించామన్నారు. గ్రామంలో ఎవైన సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో బూత్ కమిటీ కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జులు,గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆలూరు నియోజకవర్గ 12వ మహాసభలు విజయవంతం చేయండి

**ఆలూరు రూరల్, జూలై 3, ప్రభాతవార్త :** ఆలూరులో ఈనెల 11న ఆర్‌టిసి పాతబస్టాండు ప్రాంగణంలో సిపిఐ 12వ మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐ ఆలూరునియోజకవర్గ సమితి నాయకులు గురువారం పిలుపునిచ్చారు. ఈ బహిరంగసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు కె.మది లేటిశెట్టి, బి.విరుపాక్షిలు పాల్గొంటారన్నారు. బహిరంగసభలో పార్టీ సభ్యులు, కార్మికులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సమితి నాయకులు కోరారు. వారు సిపిఐ




ఆవిర్భావం, స్వాతంత్ర్యపోరాటంలో సిపిఐ పాత్ర, బ్రిటిషు ప్రభుత్వం కమ్యూనిస్టు నాయకులపై ప్రయోగించిన నిర్బంధ కాండ తదితరవాటిని వివరించారు. పేదల కోసం భూపోరాటాలు, ఇళ్లస్థలాలు సాధించడంతో పాటు లక్షలాది ఎకరాలను పేదలకు పంచి సిపిఐ చరిత్ర కెక్కిందన్నారు. బ్యాంకుల జాతీయకరణ, ప్రభుత్వరంగ బ్యాంకుల ఏర్పాటులో విజయం సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని విమరి్శంచారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్‌మీటర్ల విధానం రద్దుచేయాలని సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. ఐదుదశాబ్దాల క్రితం కరువు రాయలసీమకు కృష్ణాజలాలు మళ్లించాలని సిపిఐ నాయకులు వికె.ఆదినారాయణ, ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి, చదువుల రామయ్యలు నిర్వహించిన పోరాటం అజరామరమైనదన్నారు. పశ్చిమప్రాంతం లోని ఆలూరు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాలు కరువు కాటకాలకు నిలయంగా మారి ఉపాధికలేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవిస్తున్నా రన్నారు. సమస్యల పరిష్కారం కోసం సాగు, తాగునీరు, నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి కార్యచరణ రూపొందించినటుల వారు వివరించారు.

## ఇంటింటికి.. తెలుగుదేశం...!

**: సుపరిపాలన లో తొలి అడుగు**

**పెద్దకడబూరు, జూలై 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడరులో మొదటి సంవత్సరం సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు హాజరై గత సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అందించిన



సంక్షేమ పథకాలు ను ప్రజలకు వివరించారు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు సందర్భంగా రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం, పథకాలును అమలు చేశామన్నారు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రైతులకు రైతు భరోసా పథకాలను కూడా అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు ప్రభుత్వం చేసిన మంచి పనులను, ప్రజలు గుర్తించుకోవాలని ఆయన కోరారు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన, వైకాపా నాయకులు

**రుద్రవరం, జూలై 3, ప్రభాతవార్త:** రుద్రవరం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్‌రఫీని గురువారం ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరిమల్లయ్య, రాచంశెట్టివెంకటసుబ్బయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని





అందించి శాలువతో సత్కరించారు. అలాగే రుద్రవరం మండలం హరినగరం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సవరంనాగముని నూతన ఎస్ఐ మహమ్మద్‌రఫీని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగముని మాట్లాడుతూ పోలీసుశాఖకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని ప్రకటించారు.

## కెనరా బ్యాంకు 120 వ్యవస్థాపక దినోత్సవం

**కర్నూలు, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ ఆర్ రామచంద్రరావు గారు కర్నూలు నగర ట్రాఫిక్ సిఐ మన్సూర్దిన్ గారు కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గత 120 సంవత్సరాలుగా దేశ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ లలో కెనరా బ్యాంకు ముందు స్థానంలో



ఉందని సీఐ మన్సూరుద్దీన్ గారు ప్రశంసించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ కర్నూలు నగర ప్రజలకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలలో ముందుండి కెనరా బ్యాంకు సేవలు అందిస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో కర్నూలు నగరంలో వివిధ చోట్ల ఈ వారం రోజులపాటు మొక్కలు నాటే కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు కర్నూలు జిల్లాలో 34 బ్రాంచ్ లతో అన్ని రకాల బ్యాంకింగ్ సేవలతో కెనరా బ్యాంకు ఎల్లప్పుడూ ముందు స్థానంలో ఉంటుందని, జూన్ ఒకటవ తారీఖు నుంచి సేవింగ్స్ ఖాతాలో నగదు నిల్వల నిర్వహణకు ఎలాంటి చార్జీలు లేవని ఇలాంటి మరెన్నో సేవలు కెనరా బ్యాంకులో ప్రత్యేకంగా ఉన్నాయని జిల్లా ప్రజలు కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఖరీఫ్ 2025 సీజన్ కు శిక్షణ కార్యక్రమము



**కర్నూలు, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు డివిజన్ కల్లూరు మండల పరిధి లోని విత్తన ఎరువు మరియు పురుగు మందుల డీలర్లను ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి. ఎల్. వరలక్ష్మీ గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు (రె) శ్రీ సాలు రెడ్డి కర్నూలు వారు, దీళిది సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు గారు మరియు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ వర్ధన్ రెడ్డి గారు , మండల వ్యవసాయ అధికారి శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి గారు హాజరై డీలర్ లకు సూచనలు, సలహాలు ఇవ్వడము జరిగింది.

## అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**–కెసికెనాల్ ప్రాజక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి**

**బండిఆత్మకూరు, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కెసి కెనాల్ ప్రాజక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి మండల టిడిపి అధ్యక్షులు ముమ్మడి నాగ కృషా రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని కడమలకాల్వ గ్రామంలో




సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధిని కరపత్రాలు పంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధిని వివరించారు. వారికున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. మండల పార్టీ కార్యదర్శి చలమయ్య, గ్రామ టిడిపి నాయకులు మదనభూపాల్, సుబ్బలక్ష్మయ్య, యూనిట్ ఇంచార్జీ పాపయ్య, బూత్ ఇంచార్జీ మద్దిలేటి, మల్లిఖార్జున, సుబ్బరాయుడు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## నల్లనేరేడు పళ్ల కోసం చెట్లు ఎక్కి..

**– ప్రాణాలు మీదికి తెచ్చుకున్నాడు.. – చెట్టుపై నుండి కిందికి పడి చికిత్స పొందుతూ మృతి..**

**కోసిగి, జూలై 3,ప్రభాతవార్త:** నల్లనేరేడు పండ్లు సీజన్ కావడంతో ఆ పండ్లను ఏరుకుని అమ్ముకుంటున్న నేపథ్యంలో చెట్లు ఎక్కిన ఆ యువకుడు ఆకస్మత్తుగా కిందికి పడి తన ప్రాణాల మీదికి తెచ్చుకున్నాడు..తీవ్రగాయాలు పాలై చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందిన సంఘటన కోసిగి మండలంలోలని



గౌడాగల్లు గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గౌడాగల్లు గ్రామానికి చెదిన మారెమ్మ, మారెన్న దంపతుల కుమారుడు కోసిగిహనుమంతు(27)అనే యువకుడు తన పొలంలో ఉంటున్న నల్లనేరేడు పళ్ల చెట్లు నుండి కిందికి రాలిపడుతున్న పళ్లను ఏరుకుని విక్రయిస్తుండేవాడు. శనివారం కూడా నల్లనేరేడు పళ్లను ఏరుకునేందుకు చెట్టు దగ్గరకు వెళ్లగా అక్కడ పళ్లు కొన్ని మాత్రమే కిందకిపడి ఉన్నాయి.. చెట్టుపై ఉన్న పళ్లను తెంపేందుకు చెట్టు ఎక్కిన యువకుడి అకస్మత్తుగా కిందకి పడడంతో బలమైన గాయాలు అయ్యాయి.. దీంతోచికిత్స నిమిత్తం కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అక్కడ ప్రథమ చికిత్స చేసి ఆదోనికి తరలించారు.. అక్కడ పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.. కాగా చికిత్స తీసుకుంటునే కోలుకోలేక హనుమంతు గురువారం మృతి చెందినట్లుపోలీసులు తెలిపారు..ఈ మేరకు మృతుడికి భార్య నాగవేణి, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు, భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు ఎస్ఐ హనుమంత్‌రెడ్డి తెలిపారు.

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, జూలై 3, ప్రభాతవార్త:** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని వినోద్ మిశ్రా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతుకేంద్ర




ప్రభుత్వం 44కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిన చర్యను తీవ్రంగా ఖండిస్తు తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశా, మున్సి పల్ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని, కనీస వేతనం రూ.41వేలుగా నిర్దేశించాలని, 10గంటల పని విధానాన్ని ఎనిమిది గంటల పని వ్యవస్థను అమలు చేసి కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతు చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐసిసిటియూ జిల్లా నాయకులు షేక్షావలి, కాటపోగు స్వామన్న, ఎస్.బీబీ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు ప్రారంభించిన -ఎంపీపీ నసురుద్దీన్

**గోనెగండ్ల, జూలై, 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని మొట్టి వీధిలో ఎంపీపీ నిధులతో నిర్మించిన సీసీరోడ్డును వైసీపీ ఎంపీపీ నసురుద్దీన్ గురువారం ప్రారంభించారు. మొట్టి వీదివాసులకు స్థలం ఇచ్చి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రారంభించారు. ఎంపీపీ నసురుద్దీన్, వైసీపీ కర్నూలు జిల్లా కార్యదర్శి టి.కె.బందె



నవాజ్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న ప్రణాళికా దృక్పథమే ఇలాంటి అభివృద్ధి పనులకు మూలధార, గ్రామీణా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే మాలక్ష్యం ప్రజలకు మరింత సౌకర్య వంతమైన జీవనం అందించేందుకు ఎంపీపీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం అని అన్నారు. మాజీ సీఎం జగన్ ఆశయాలను గ్రామస్థాయిలో ప్రతిబింబించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం అని తెలిపారు. వైసీపీ మండల ఉపాధ్యాక్షులు చికెన్ రాజా, కే మాబువలి, జిల్లా చేనేత కార్య నిర్వాహ సభ్యులు పద్మనాభం జిల్లా మైనార్టీ కార్యదర్శి నదిముల్లా, గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి కేకే బందే నవాజ్, బగిలి ఉస్సేన్‌సాబ్, నన్ను బుడ్డి. మాబువలి, నాగేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ తోనే సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ది

**గోనెగండ్ల, జూలై. 3, ప్రభాతవార్త :** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలో 246 బూత్ ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఎర్పడిన ఏడాది



కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజి ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ బలమైన కార్యకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహాకారంతో మరింత బలపడుతుదని ఆయన తెలిపారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**గూడూరు, జులై 3, ప్రభాతవార్త :** గూడూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో జరిగే మొహరం పండుగ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని గూడూరు ఇంచార్జు ఎస్.ఐ ఎర్రిస్వామి సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్.ఐ మాట్లాడారు. హిందు ముస్లింలు ఐక్యమత్యంగా జరుపుకునే ఈ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎక్కడైనా ఈ వేడుకలల్లో ప్రశాంతతకు భంగం కల్గిస్తే




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని 11 గ్రామాలల్లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారని, వేడుకల సందర్భంగా గ్రామాలల్లో అక్రమ మద్యం అమ్మకాలు జరుపరాదన్నారు. వేడుకలపై పోలీసు వర్గాలు విధించే ఆంక్షలను వ్యతిరేకితిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.

## ఆలూరులో ప్రీ మెట్రిక్ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలి

**– ఎమ్మెల్యేకు విన్నవించిన డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు**




**ఆలూరు, జూలై03, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన ఆలూరులో బీసీ సంక్షేమ (ప్రీ మెట్రిక్) బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ ప్రాంతీయ కార్యదర్శి మైన, ఎస్ఎఫ్ఐ మండలాధ్యఉడు బసవరాజు అన్నారు. ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షిని కలిసి వినతి పత్రం అంద జేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వలసలకు నిలయంఅ మారిన కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో బీసీ (ప్రీ మెట్రిక్) బాలికల సంక్షేమ వసతిగృహం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో చదువును మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వసతిగృహం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, జిల్లా అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని చెప్పారు. ఆలూరు డీవైఎఫ్ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్, ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉపేంద్ర, తేజ, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామ పంచాయితీకి రెగ్యులర్ అధికారిని వేయాలి

**పత్తికొండ, జూలై 3, ప్రభాతవార్త:** పత్తికొండ మేజర్ గ్రామ పంచాయితీకి రెగ్యులర్ అధికారి లేక పోవడంతో పట్టణంలో పారిశుధ్యం పనులు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని నాలుగవ వార్డు చౌడమ్మ వీధిలో పొడిచెత్త




తడి చెత్త ఎక్కడ వేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. చిన్నచిన్న వీధుల్లో ట్రాక్టర్లు, రిక్షాబండ్లు, ఉన్నవీధుల్లో పారిశుధ్యం తిష్టవేసింది. మేజర్ గ్రామ పంచాయితీకి రెగ్యులర్ పోస్టింగ్ లేనందున డిప్యూటి ఎంపిడివో ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## 6న తిరుపాడులో ఉచిత వైద్యశిబిరం

**– ఇండస్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు – సద్వినియోగం చేసుకోవాలి**

**గడివేముల, జూలై3, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఈనెల 6వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఇండస్ గుండె ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎంపీ వెంకటశివుడు, గ్రామ టీడీపీ నాయకులు మురళీధర్‌రెడ్డి, పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బీవీఎన్ రాజు (రిటైర్డ్ ఆర్మీ) తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో గుండెకు సంబంధించిన ఈసీజీ, గుండె స్కాన్ అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

**– అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి – సీడీపీఓకు వినతి పత్రం అందజేసిన అంగన్‌వాడీ వర్కర్లు**

**ఆలూరు, జూలై03, ప్రభాతవార్త;** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు నారాయణస్వామి, అంగన్‌వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీడీపీఓ నరసమ్మకు వినతి పత్రం అందించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, గ్రాట్యుటీ జీవో నంబర్ 8ని మార్పు చేయాలని, పెన్షన్, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. కార్మిక కోడ్‌లను రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 9వ తేదీన ధర్నాకు పూనుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, శివారాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా రంజకపాలన

**తుగ్గలి, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా రంజక పాలన కొనసాగుతున్నదని టిడిపి కార్యనిర్వహణా రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ



మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో స్తానిక నేతలు ఉప్పరపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు అప్పవేణు నీలాప్రసాద్, మనోహార్ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజారంజక, ప్రజాస్వామ్యయుత, రాజ్యాంగబద్ధమైన పాలన సాగుతోందన్నారు. రేడుకూటమి ప్రభుత్వంలో ఆరాచకాలకు, విధ్వంసాలకు ఏమాత్రం తావు లేదన్నారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు గాడి తప్పిన పాలనను సి.యం.చంద్రబాబు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా పాలన చేస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతందని వారు తెలిపారు. ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి, ఎద్దులదొడ్డి శ్రీనివాసగౌడ్, మిద్దె వెంకటేష్, సీనియర్ నాయకులు వెంకటస్వామి, మాజీ ఎంపిపిలు చంద్రన్న, కొమ్ము వెంకటేష్, ఎస్టీసెల్ నాయకుడు రామునాయక్, బీసీసెల్ మండల అధ్యక్షుడు కృష్ణ, జయరాముడు, లక్ష్మణస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, లక్ష్మణ్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజలు సుభిక్షం

**నందికొట్కూరు, జూలై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని టిడిపి నాయకులు అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యయంలో ఇంటింటికి తిరుగుతు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు



వివరించారు. వారు మాట్లాడుతు గత ప్రభుత్వం అడ్డదిడ్డ పాలనతో రాష్ట్రంలో అభివృది లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని వారు తెలిపారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు ముర్తుజావలి, మహిళా నాయకురాలు మీనాక్షి, అనురాధ, చాంద్‌బాషా పాల్గొన్నారు.

## ఆర్డీవో భరత్‌నాయక్ హామీతో దీక్ష విరమణ

**ఆస్పరి, జూలై 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కైరుప్పల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని చేస్తున్న దీక్షను పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ హామీతో దీక్షను గురువారం విరమించుకున్నారు. రెండవ రోజు సామూహిక దీక్షలు డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ముద్ద రంగన్న, అలూరు మాజీ



మార్కెట్ డైరెక్టర్ బీటెక్ వీరభద్ర ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కైరుప్పల గ్రామ రెవెన్యూ పరిధిలోని 578 సర్వేనెంబర్‌లో 2375 ఎకరాల ప్రభుత్వ భూమిలో సాగుబడిలో ఉన్న కైరుప్పల గ్రామానికి చెందిన దళిత మహిళ రైతులకు పట్టాలు మంజూరుచేసిన్యాయం చేస్తానని పత్తికొండ ఆర్డీవో హాఆమీ ఇవ్వడంతో కైరుప్పల వీఆర్వో ఈరన్న సాయంత్రం దీక్షలో ఉన్న మహిళ రైతులకు నిమ్మరసం అందజేసి సామూహిక దీక్షను విరమింపజేశారు. అనంతరం మహిళా రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగప్ప, పులికొండ, వీరేశ్, నాగరాజు, విజయ్, లక్ష్మన్న, బజారి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలి...!

**: నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు : ఎంపీడీవో ప్రభావతి**

**పెద్దకడబూరు, జూలై 3, ప్రభాతవార్త :** వర్షాలు కురుస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో ప్రభావతి ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల విషయంలో ప్రజలు సహకార అందించాలని గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పార వేయకుండా పంచాయతీ వాహనాల్లోనే చెత్తను వేయాలని ఆమె కోరారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమిష్టిగా గ్రామాల అభివృద్ధి



కృషి చేయాలి అన్నారు. పారిశుద్ధ్య పనులు విషయంలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయరాదని గ్రామాల్లో జన నివాసాల దగ్గరలో రోడ్లపైనే చాలామంది దిబ్బలు వేస్తున్నారని అలాంటి వారికి పంచాయతీ కార్యదర్శులు నోటీసులు ఇచ్చి దిబ్బలు వేయకుండా చూడాలన్నారు. పరిశుభ్రంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అపరిశుభ్రత వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు నివాసముండే ప్రాంతాల్లో మురికి నీరు నిలవడం ఉండకుండా చూసుకోవాలని లేకపోతే వాటిపై దోమలు వాలి రోగాలు బారిన పడే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడుని కలసిన జిల్లా కార్యదర్శి నూర్‌బాషా

**ఆత్మకూరు, జూలై03, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు గుంటూరులో జరుగుతున్న సందర్భంగా జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి రావడంతో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్ ఆద్వర్యంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా మార్యదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. నంద్యాల జిల్లాలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని తెలిపారు. విద్యార్థి విభాగం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని



ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు శ్రీనివాస్, వీరేష్ యాదవ్, దోని, రాజు, విజయ్ కుమార్, మహేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బుక్కాపురం అంగన్వాడి హెల్పర్ పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**ఆత్మకూరు, జూలై03, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బుక్కాపురం అంగన్వాడి కేంద్రం 1కి సంబందించిన అంగన్‌వ్వాడి హెల్పర్ పోస్టుకు ముందు విడుదల చేసిన నోటీఫికేషన్ ఎస్సీ కేటగిరికి కేటాయించబడినట్లు పేర్కొన్నబడిందని సమగ్ర శిశు అభివృద్ధి సేవా అధికారిని ఎస్.కోటేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల జీవో ఆధారంగా బుక్కాపురం అంగన్వాడి కేంద్రం నెంబర్ 1కి ఎస్సీ కేటగిరిలోని గ్రూప్–3 రోస్టర్ పాయింట్ కు కేటాయించబడినట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తులను సంబందిత ధ్రువపత్రాలతో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆత్మకూరు కార్యాలయంలో 10.07.2025 సాయంత్రం 5గంటల లోపు సమర్పించవలెను అని తెలియజేశారు.

## సొసైటీ రుణాలు చెల్లించండి

**: బ్యాంకుకు సహకరించండి : రుణాలు మాఫీ అవుతాయి అనే అపోహ వీడండి**

**చిప్పగిరి, జూలై, 03, ప్రభాతవార్త :** బెల్డోన సహకార పరపతి సంఘం లో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, బ్యాంకుకు సహకరించండి అని, బెల్డోన సొసైటీ బ్యాంకు సీఈఓ హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం బ్యాంకులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులు తీసుకున్న రుణాలు ప్రభుత్వం మాఫీ చేస్తాదని అపోహలో



ఉన్నారన్నారు. తీసుకున్న బ్యాంకు అప్పులు మాఫీ కావని, అలాగే వన్ టైం సెటిల్మెంట్ కూడా ఉండదన్నారు. కాబట్టి రైతులు ప్రతి ఒక్కరు రుణాలు చెల్లించి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. లేకపోతే ప్రభుత్వం బ్యాంకు తరపున తీసుకునే చర్యలకు గురికావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అప్పులు చెల్లించండి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# ఆస్పత్రి సిబ్బంది సమయపాలన మరియు ఎఫ్ ఆర్ ఎస్ కచ్చితంగా పాటించాలి..

: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.వెంకటేశ్వర్లు

కర్నూల్ హాస్పిటల్ జూలై 3 ప్రభాతవార్త :



కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మినిస్ట్రియల్ స్టాఫ్ మరియు ఆసుపత్రి సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రి సిబ్బంది సమయపాలన మరియు ఎఫ్ ఆర్ ఎస్, సెక్షన్ వారీగా మరియు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో మినిస్ట్రియల్ స్టాఫ్ యొక్క సెక్షన్ వారీగా వారి యొక్క పనితీరు మరియు మినిస్ట్రియల్ స్టాఫ్ కు సంభందించిన సెక్షన్స్ వాళ్ళు ఎవరెవరు ఏ పని చేస్తున్నారు, వారి పనితీరు గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ గురించి ఆరా తీశారు. అనంతరం వారి పనితీరును పరిశీలించి వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ డ్రెస్ కోడ్, ఐడి కార్డు మరియు ఎఫ్ ఆర్ ఎస్, సమయపాలనలో ఉండి విధులు నిర్వహించాలని తెలియజేశారు లేని యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎం ఆర్ టి మెడికల్ అండ్ రికార్డ్ సెక్షన్ పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తత్వరగా రిపోర్టులు, డెత్ మరియు (డేట్ అఫ్ బర్త్) బర్త్ సర్టిఫికెట్లను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు ఎఫ్ ఆర్ ఎస్ సమయాపాలల్లో ఉండాలని వారికి నిర్ణయించిన సమయంలో వారు అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరూ అటెండెన్స్ తప్పకుండా వెయ్యాలని సిబ్బందికి తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు మరియు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు వాటిని తత్వారాగా పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఫైలు మరియు ప్రతి చిన్న పేపర్ కూడా స్కాన్ చేసుకోవాలని, వచ్చిన వాటిని చాలా జాగ్రత్తగా నోట్ ఫైల్ చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, ఏవో, శ్రీనివాసులు మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం : మాజీ ఎమ్మెల్యే

ఆదోని జులై 3 ప్రభాతవార్త :



రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా మూడు కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. గురువారం పట్టణంలోని ఒకటో వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రాబోవు నాలుగేళ్ళలో అభివృద్ధి ఏ విధంగా చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. ప్రజలు కూటమి పార్టీపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని కూటమి నాయకులకు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని అన్నారు. సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని, ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటు, 201419 సంవత్సర సమయంలో మంచి పరిపాలన అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పార్వతి ,కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి యువ నాయకులు భూపాల్, చౌదరి మారుతి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి ,వాల్మీకి వెంకటేష్ ,వాల్మీకి బాబుల్ నాయుడు,శ్రీరాములు,గోపాల్ రెడ్డి,ఫకృద్దీన్ అయ్యన్న,మారుతి రావు,మరియు తెలుగు దేశం పార్టీ బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు

# డప్పు కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

: మాజీ ఇంచార్జ్ అది గుడిసి కృష్ణమ్మ.

ఆదోని రూరల్ జులై 3 ప్రభాతవార్త.



డప్పు కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ అది గుడిసె కృష్ణమ్మ అన్నారు గురువారం నియోజకవర్గ పరిధిలోని బైచిగేరి గ్రామంలో ఎస్సీ కాలనీలో డప్పు కళాకారులకు 12 డప్పులనుగుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమతి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బెస్త ఓంకార్ సహకారం తో డప్పు కళాకారులకు సొంతం గా డప్పులను అందిచడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొహరం పండగ సందర్భంగా గ్రామాల్లో ప్రజలందరూ కలిసి మెలిసి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నాను.డప్పు కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సహాన్ని అందించడం ఆనందదాయకం. డప్పు కళాకారులకు నెలకు 4000 పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు ఓంకార్, ఆంజనేయ ,దస్తగిరి, డబ్బా రాముడు,టిడిపి సీనియర్ ఖాసిం ,అశోక్, రాజశేఖర్, వెంకటేష్, దేవరం, చిన్నస్వామి,అంజి, రాజు, గౌరవుసేని,మైనార్టీ సీనియర్ నాయకులు శాదిక్ వలి, కార్బన్ పేట టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎరువుల దుకాణం తనిఖీ.

ఆదోని రూరల్ జూలై 3 ప్రభాతవార్త.

మండల పరిధిలోని పెద్ద తుంబలం గ్రామంలో ఎరువులు దుకాణాన్ని తనకి చేయగా అక్రమంగా నిలువు చేసి న 75 డిఎపి బస్తాలను విక్రయించకుండా నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి ఎటువంటి బిల్లులు లేకుండా ఎరువుల దుకాణంలో నిలువచేసిన 75 డీఏపీ ఎరువులను దాదాపు వాటి విలువ 1022600/ విక్రయించకుండా నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. నాణ్యత పరీక్ష నిమిత్తం నమూనాలు సేకరించి వాటిని పరీక్ష నిమిత్తం పరీక్ష ప్రయోగశాలకు పంపించడం జరిగిందని పరీక్ష ఫలితాలపై ఆధారపడి దుకాణ యజమానంపై తదుపరి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# క్యూఆర్ కోడ్ ద్వారా బిల్లులు చెల్లించండి

ఆదోని జులై 3 ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులు క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లులను సులువంగా చెల్లించవచ్చని విద్యుత్ శాఖ డీఈ గురువారం పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు కార్యాలయాలు మీసేవ కామన్ సర్వీస్ సెంటర్ దగ్గరకు వెళ్లకుండానే సమయాన్ని వృధా చేయకుండా ఇంటి దగ్గర నుంచి విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని వినియోగదారులకు ఇచ్చిన బిల్లులు కింది భాగంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని ఫోన్ పే కానీ ద్వారా స్కాన్ చేసి సులువుగా విద్యుత్ బిల్లును చెల్లించవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా నెల ఆఖరి దాకా వేచి చూడకుండా సకాలంలోనే బిల్లులను చెల్లిస్తే సులభంగా చెల్లించవచ్చని నెల ఆఖరి దాకా వేచి చూసి బిల్లును చెల్లించేందుకు పోతే అందరూ ఒకేసారి చెల్లించడం వలన సర్వర్ ఇబ్బందులు కూడా ఎదుర్కోల్చి వస్తుందని అందుకోసం ఎప్పటికప్పుడు విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ అధికారులకు సహకరించాలని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



పాములపాడు రూరల్, జూలై 3, ప్రభాతవార్తః

అనారోగ్యంతో బాధపడుతున కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పాములపాడు మండలం భానుముక్కల గ్రామానికి చెందిన షేక్ గౌసియా కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును, అదేవిధంగా జూపాడుబంగ్లా మండలం పూడిచెర్ల గ్రామానికి చెందిన మోక్షేశ్వరుడు కుటుంబానికి రూ.70 వేల చెక్కును ఎమె ్మల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొంత అసరగా ఉంటుందన్నారు.

# నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ రాక

కొలిమిగుండ్ల, జూలై 3, ప్రభాతవార్తః



కొలిమిగుండ్ల మండల కేంద్రానికి శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామంలో పర్యటించి కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తు గ్రామంలో పర్యటిస్తారని మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి

# డణపురం హోళగుంద రోడ్డులో నరకయాతరోడ్డుపై వరి నాటిన ఎమ్మెల్యే

హోళగుంద జులై3 ప్రభాతవార్త :



దాణపురం హుళగుంద రోడ్డు తీవ్ర అద్వాన స్థితిగా ఉందని ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి అన్నారు ఈ సందర్భంగా రోడ్డుపై మధ్యలో వరినట్లు నాటి మాట్లాడుతూ.. ధణపురం హుళగుంద రోడ్డు దాదాపుగా 30 కిలోమీటర్లు అద్వానంగా ఉంది. . వైస్సార్సీపీ పార్టీ అధికారంలో ఉన్నపుడు టెండర్లను వేశారు, కాని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ టెండర్ల ను రద్దు చేశారు.. హుళగుంద నుండి ధనాపురం వెళ్లాలంటే ప్రజలు రోడ్డు బాగాలేనందున ప్రయాణం చేయాలన నరాక యాతన అనుభవిస్తున్నారు. చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో గుంతలు లేని రోడ్డు ఉండాలన్నారు, కానీ వారు మాటలు తప్ప పనిచేయటం లేదు అని అన్నారు. జగనన్న చెప్పినట్టుగా చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ విధంగా హుళగుంద టు ధనాపురం రోడ్డులో టెండర్లను రద్దు చేశారున్నారు.. రోడ్డు బాగా లేనందున బస్ డిపో మేనేజర్ కొన్ని బస్సులను రద్దు చేశారు, కానీ డిపో మేనేజర్ కి ఫోన్లో మాట్లాడి బస్సులను అలాగే కొనసాగించాలని ఎమ్మెల్యే బుసిని విరుపాక్షి చెప్పడంతో బస్సులు కొనసాగుతున్నాయి అన్నారు.. పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రులు కదా మీరు అప్పుడేమో అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి ఇప్పుడు ఏమో పట్టించుకోవడం లేదని ఎదవ చేశారు .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఇప్పటివరకు 161000 కోట్లు అప్పు చేశారన్నారు.. వెంటనే హుళగుంద నుండి ధణపురం రోడ్డు టెండర్లను పిలిచి రోడ్డు వెయ్యాలన్నారు లేనియెడల దాణాపురం దగ్గర ఆందోళన చేపడతామని అధికారులకు హెచ్చరించారు.. ఆదోని శాసనసభ్యులు పార్థసారధి మీ పరిధిలోకి కూడా 10 కేఎం రోడ్డు వస్తుంది మీరు కూడా పట్టించుకోవడం లేదన్నారు.. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా మీరు స్పందించకపోతే మీ పార్టీ ఆఫీసును చుట్టూ ముదుతామని హెచ్చరించారు..ఈకార్యక్రమం వైస్సార్సీపీ మండల కన్వీనర్, షఫీఉల్లా రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప వైస్ ఎంపీపీ అనుమప్ప ఎంపిటిసి మల్లికార్జున సర్పంచ్ తనయుడు పంపవతి వైఎస్సార్సీపీ నాయకులు నిసా ర్ వైసీపీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గిరి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు సిద్ధలింగ వెంకటేష్ పులి మల్లయ్య వైసీపీ సోషల్ మీడియా వైసిపి సోషల్ మీడియా అమ్రేష్ రామకృష్ణ రైతు సంఘం నాయకులు కృష్ణ బిసి సెల్ అధ్యక్షులు గోవిందు మండల మండల కో కన్వీనర్ లక్ష్మన్న తిమ్మప్ప రామలింగయ్య స్వామి శేషప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పాల్గొన్నారు...

# శ్రీశైలం నియోజకవర్గంలో గిరిజన గూడెలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**: చెంచు గూడెంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులతో మాటమంతి**

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**: ఎన్‌డిఏ ప్రభుత్వం పరిపాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే ముఖ్యం**





ఆత్మకూరు,జూలై03,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో సుపరిపాలన కొనసాగించి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం ఎన్‌డిఏ ప్రభుత్వం అని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని బైర్లూటి చెంచు గూడెంలో 2వ రోజు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు లబ్ధిదారుల వద్దకు వెళ్లికి ఇంటింటికి తిరిగి సంక్షేమ ఫథకాలు అందయా లేదా అని చెంచు గిరిజనులతో మాటమంతి చేశారు. శ్రీశైలం నియోజకవర్గంలో నివశించే చెంచు గిరిజనులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కలి ్పంచే విదంగా ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా తొలి అడుగు సుపరిపాలన అంటూ నెల రోజుల పాటు ప్రజలోనే సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తొందని అన్నారు. చెంచు గిరిజనులకు విద్య, వైద్యం, సొంత ఇళ్లు, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు, కార్డులేని లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులతో పాటు తల్లికివందనం గృహ నిర్మాణాలు ప్రభుత్వం అమలు చేసే సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలను అందే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఎంఎల్ఏ చెంచు గిరిజనులకు భరోసా కల్పించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం, లక్ష్యంగా పెట్టుకోని నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విదాలుగా పాటు పడుతున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి చెంచు గిరిజనులు పెద్ద ఎత్తున్న గజమాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, విఆర్ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల ప్రధాన కార్యదర్శి నబిరసూల్, టిడిపి సీనియర్ నాయకులు సొంపల్లె వెంకటరావు, జనసేన నాయకులు శ్రీరాములు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# 2047 యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి : మంత్రి బీసీ





నంద్యాల,జూలై 3,ప్రభాతవార్త ప్రతినిధి:

నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం .

నియోజకవర్గంలో 6,500 బంగారు కుటుంబాలు, 157 మంది మార్గదర్శుల ఎంపి ప్రజల్లో అవగాహన కల్పించి, మరింత మందిని మార్గదర్శులుగా మార్చేందుకు కృషి చేయాలన్న మంత్రి బంగారు కుటుంబంలోని నిరుద్యోగులకు నైపుణ్య కల్పనపై దృష్టిసారించాలి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సిన సామాజిక బాధ్యత ఉన్నత వర్గాలపై ఉంది రాష్ట్రంలోనే ఆదర్శవంతంగావిధానాన్ని బనగానపల్లెలో అమలు చేయాలన్న మంత్రి సమాజంలో ధనిక - పేద అంతరం తగ్గించడమే లక్ష్యం స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా బనగానపల్లె నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేడు బనగానపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర 2047" విజన్ కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ తొలి సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ, ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఆయా శాఖల ఉన్నతాధికారులు, రామ్ కో సిమెంట్, జై జ్యోతి సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యాలు, సచివాలయ సిబ్బంది, స్వర్ణాంధ్ర విజన్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో సామాజిక అంతరాలను తొలగించడమే లక్ష్యంగా ఉన్నతాశయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు స్వర్ణాంధ్ర2047 విజన్ సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అభివృద్ధి - సంక్షేమ - సుపరిపాలన అందిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు.. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన వనరులను సమీకరించుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు.. సమాజంలో ధనిక - పేద అంతరం తగ్గించడమే లక్ష్యం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సమాజంలో ధనిక, పేద మధ్య అంతరం తగ్గించడమే లక్ష్యంగాఅనే వినూత్న విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమాజంలో అన్ని వర్గాల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు.. సమాజంలో ఉన్నత వర్గాలు, రాజకీయ నాయకులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు భాగస్వామ్యమై గ్రామ స్థాయి నుండి చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర2047 విజన్ సాధ్యమైతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.. బనగానపల్లె నియోజకవర్గంలో 6500 బంగారు కుటుంబాలు, 157 మంది మార్గదర్శుల ఎంపి కకార్యక్రమం అమలులో భాగంగా బనగానపల్లె నియోజకవర్గంలోని 5 మండల్లాల్లో సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే చేసి ఇప్పటి వరకు మొత్తం 6,500 బంగారు కుటుంబాలను ఎంపిక చేశామన్నారు... అదే సమయంలో వీరిని దత్తతు తీసుకునేందుకు 150 మంది మార్గదర్శి లను ఎంపిక చేసి, వీరితో టై అప్ చేస్తున్నట్లు తెలిపారు.. 6500 కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చిన 150 మంది మార్గదర్శులను ముందుగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. అదే సమయంలో సమాజంలో ఇంకొన్ని వర్గాలను కూడా ఎంపిక చేసి, మార్గదర్శుల సంఖ్యను పెంచాల్సిన అవసరాన్ని మంత్రి అధికారులకు తెలియజేశారు.. పీ4 కార్యక్రమంలో భాగస్వాములైయ్య విధంగా భూస్వాములు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ఐటీ ఉద్యోగులు, కంపెనీలు, ఎన్నారైలు, స్థానికంగా ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులు, కుటుంబాలను సంప్రదించి, వారికి అవగాహన కల్పించడంతో, మరింత మంది ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి ఒక్కానించారు.. సమాజంలో ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తులు పీ4 కుటుంబాలను ఆర్థికంగా, విద్యాపరంగా ఆదుకోవడం ద్వారా ఇటువంటి ఉన్నతమైన ఆలోచనలతో ప్రారంభించిన కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..

# మాత సంరక్షణకు నిరంతరం కృషి చేయాలి

: డీఎం మం హెచ్ ఓ శాంతి



కర్నూల్ హాస్పిటల్ జూన్ 3 ప్రభాతవార్త :

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులలో పనిచేసే వైద్యులకు హై రిస్క్ గర్భవతులకు అందించాల్సిన సమగ్ర సేవలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమము అర్మాన్ సంస్థ ద్వారా నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.శాంతికళ గారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు మాతా శిశు సంరక్షణకు నిరంతరం కృషి చేయాలన్నారు, గర్భిణీ అని నిర్ధారణ అయిన వెంటనే తగిన వైద్య పరీక్షలు చేయాలని తెలిపారు,నిర్ణీత సమయంలో వీరికి స్కానింగ్ లు, పరీక్షలు,వైద్య సేవలను అందిస్తూ ప్రసవం సురక్షితంగా అయ్యేవిధంగా చూడాలని పరీక్షలు,వైద్య సేవల వివరాలను మాతా శిశు సంరక్షణ కార్డులో పొందు పరచాలని తెలిపారు. డాక్టర్.రోహిణి, డాక్టర్ భావన గారు పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా గర్భిణీ స్త్రీలలలో ప్రమాదకర పరిస్థితిలను ముందుగానే అంచనా వేసి క్షేత్ర స్థాయి నుంచి స్పెషలిస్ట్ స్థాయి వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఫాలో అప్ గురించి క్షుణ్ణంగా వివరించినారు. ఈ కార్యక్రమములో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్. నాగప్రసాద్ గారు. జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్.మహేశ్వర్ ప్రసాద్ గారు,సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు గారు,డిపిఎంఓ డాక్టర్.ఉమాగారుప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుండి డాక్టర్. రత్నకుమారి, డాక్టర్. శ్రావణి ,డిపిఓ.విజయరాజు, గణాంకాధికారి హేమసుందరం గారు,డిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణ,డెమో శ్రీనివాసుల శెట్టి,పిహెచ్ఎన్ మీనాక్షి, ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# కూటమి సంక్షేమం ఇంటింటికి సందేశం



కర్నూల్ హాస్పిటల్ జూలై 3 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన "నువ్వు పాలనకు తొలి అడుగు" కార్యక్రమం కర్నూలులో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా 25వ వార్డు, బూత్ నెం.75, 76లో జరిగిన సభలో శాసనమండలి సభ్యులు బి.టి.నాయుడు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తూ, సామాజిక పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పంపిణీ, ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు, డీఎస్సీ నోటిఫికేషన్, ఉచిత ఇసుక పాలసీ, అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, తల్లికి వందనం పథకం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఇంటింటికి చేర్చనున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో రైతులకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు భృతి వంటి పథకాలు అమలులోకి రాబోతున్నట్లు చెప్పారు.ఇప్పటివరకు వైఎస్ జగన్ ప్రభుత్వం పాలనలో చేసిన అరాచకాలు, అబద్ధ ప్రచారాలు రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని హెచ్చరించారు. అలాంటి శక్తులను తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.రాజశేఖర్ యాదవ్, ఆగిపోగు ప్రభాకర్ కె. నాగేంద్రకుమార్, విజయకుమార్, డి. జేమ్స్, పోతురాజు రవికుమార్, చలపతి శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సజ్జలతో భేటీ అయిన లబ్బి

నందికొట్కూరు,జూలై 3,ప్రభాతవార్త:



వైయస్సార్సీపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని గురువారం ఆయన నివాసంలో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా నియోజకవర్గం రాజకీయా లపై పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన శిరివెళ్ల నూతన తహశీల్దార్ విజయశ్రీ



**ఆళ్లగడ్డ, జూలై 2, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయశ్రీ గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ శిరివెళ్ల మండలంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నేరవేరుస్తు ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.